# విద్యార్థులు క్రీడల్లో సత్తాచాటాలి



క్రీడాకారులతో ఏటీడీవో వెంకటయ్య, వార్డెన్లు, పీడీలు

కడ్తాల్, సెప్టెంబర్ 27: గిరిజన పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో సత్తా చాటాలని జిల్లా గిరిజనాభివృద్ధి సహాయ అధికారి వెంకటయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మైసిగండి ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల మైదానంలో... ఆశ్రమ పాఠశాల-గిరిజన వసతి గృహాల విద్యార్థులకు జిల్లాస్థాయి క్రీడల ఎంపికలకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలను నిర్వహించారు. ఏటీడీవో ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకటయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రీడల్లో అత్యుత్తమంగా రాణించే విద్యార్థులకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉంటాయన్నారు. ఈ పోటీల్లో షాద్‌నగర్, మైసిగండి, ఇబ్రహీంపట్నం, కడ్తాల్, ఆమనగల్లు, మహేశ్వరం, రాజేంద్రనగర్ మండలాలకు చెందిన 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీల్లో రాణించిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వార్డెన్లు బాలరాజు, రాములు, మురళిమోహన్, రాజు, గోపాల్‌నాయక్, నరేందర్, రామచంద్రయ్య, హెచ్‌ఎం జంగయ్య, జోనల్ సెక్రటరీ భీముడునాయక్, పీడీలు రాజు, మంజుల, మహేశ్, శంకర్, శేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



కడ్తాల్ (తలకొండపల్లి), సెప్టెంబర్ 27: వానకాలంలో వచ్చే వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేశ్ అన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్‌లో ఉప్పల ట్రస్ట్, కామినేని దవాఖాన, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ ఇంటి ఆవరణలో చెత్త, నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని సూచించారు. 351మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేసిన్నట్లు వైద్యులు అఖిల్, అనిల్ తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల, గ్రామాధ్యక్షులు శంకర్, శ్రీశైలం, నాయకలు వెంకట్‌రెడ్డి, జ్యోతయ్య, విజయ్ కుమార్‌రెడ్డి, జైహింద్, నర్సింహ, జంగయ్య, శంకర్‌నాయక్, రమేశ్, పాండు, శ్రీనివాస్‌రెడ్డి, దాసు, కృష్ణ, శ్రీనివాస్‌గౌడ్, చందు, సైదులు, సుమన్, లింగం, సత్యనారాయణ గౌడ్, మల్లేశ్, పర్వతాలు, నారాయణ, రాములు, తిరుపతయ్య, కుమార్, శివ, విఠల్, ఏఎన్‌ఎం విజయలక్ష్మి పాల్గొన్నారు.



కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

# మహనీయుడు కొండా లక్ష్మణ్‌బాపూజీ

## ఘన నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

షాద్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 27: తెలంగాణ కోసం తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతిలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, బీజేపీ రాష్ట్ర నాయకుడు అందె బాబయ్య పాల్గొని పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకట్రాంరెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షుడు జనార్దన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిశోర్, నాయకులు తిరుపతిరెడ్డి, బాల్‌రాజ్, చెన్నయ్య, శ్రీనివాస్, బస్వం, ముబారక్‌ఖాన్, అశోక్, రాజు పాల్గొన్నారు.

**బాపూజీ పాత్ర చిరస్మరణీయం**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్‌బాపూజీ పోషించిన పాత్ర చిరస్మరణీయమని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ అన్నారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతిలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్, సంఘం నాయకులు, నాయకులతో కలిసి పాల్గొని ఆయన విగ్రహానికి నివాళ్లులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఈశ్వర్‌రాజు, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు కిశోర్, నాయకులు నారాయణరెడ్డి, శంకర్, లక్ష్మినర్సింహారెడ్డి, పాండురంగారెడ్డి, నందకిశోర్, సునీల్‌రెడ్డి, రాజు, చెన్నయ్య, సంఘం నాయకులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో..**

షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్ర పటానికి మున్సిపల్ చైర్మన్ నరేందర్, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, కౌన్సిలర్లు నందీశ్వర్, ఈశ్వర్‌రాజు, శ్రీనివాస్, నాయకులు నివాళులర్పించారు. వీరి వెంట నాయకులు యాదగిరియాదవ్, యాదగిరి, మున్సిపల్ అధికారులు ఉన్నారు.

**కడ్తాల్ :** మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, మార్కెట్ మాజీ డైరెక్టర్ లాయక్‌అలీ, నాయకులు చెన్నయ్య, నర్సింహ, నరేందర్‌రెడ్డి, అశోక్, బ్రహ్మచారి, వెంకటయ్య, పాండు, శేఖర్ నేత, అశోక్‌రెడ్డి, భూపాల్, మహేశ్, వెంకటేశ్, మహేశ్ పాల్గొన్నారు.

**ఆదిబట్లలో..**

ఆదిబట్ల : మున్సిపాలిటీ కార్యాలయంలో ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ నిరంజన్‌రెడ్డి, వైస్ చైర్మన్ యాదగిరి కొండాలక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి నివాళులర్పించారు. వీరి వెంట మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



ఆమనగల్లులో బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీవో కుసుమ మాధురి, పద్మశాలి సంఘం నాయకులు

**చేవెళ్లటౌన్ :** కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలో బీజేపీ నాయకుడు ఎ.శ్రీనివాస్, చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో చేవెళ్ల మండల ఉపాధ్యక్షుడు కృష్ణ గౌడ్, శేర్వలింగం, బీజేపీ నాయకులు శ్రీనివాస్, జయశంకర్, మధుసూదన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణ, ప్రకాశ్, జగదీశ్వర్‌రెడ్డి, ఉపేందర్, త్రినేత్ర పాల్గొన్నారు.

**ఆమనగల్లు :** పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద పద్మశాలి సంఘం, మండల పరిషత్ ఆధ్వర్యంలో బాపూజీ జయంతిని నిర్వహించారు. కార్యక్రమానికి మండల ఎంపీడీవో కుసుమ మాధురి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన విగ్రహానికి పద్మశాలి సంఘం నాయకులతో కలిసి నివాళులర్పించారు.



ఆదిబట్ల మున్సిపల్ కార్యాలయంలో బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి తదితరులు



కడ్తాల్ మండల కేంద్రంలో..

## మంచాల విద్యాధికారిగా రామ్‌దాస్



రామ్‌దాస్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

మంచాల, సెప్టెంబర్ 27: మంచాల మండల విద్యాధికారిగా సి.రామ్‌దాస్ ఇన్‌చార్జి ఎంఈవో వెంకట్‌రెడ్డి నుంచి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మండల పరిధిలోని పెరికర్లాళ్ల తండాలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న రామ్‌దాస్‌కు ఎంఈవోగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రామ్‌దాస్‌ను వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా జనార్దన్



జనార్దన్‌ను సన్మానిస్తున్న మున్నూరు కాపు సంఘం సభ్యులు

చేవెళ్లటౌన్, సెప్టెంబర్ 27: చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎం. జనార్దన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం చేవెళ్ల మండల మున్నూరు కాపు సంఘం సభ్యులు చేవెళ్ల పట్టణ కేంద్రంలోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో జనార్దన్‌ను సన్మానించారు. వీరితో పాటు మున్నూరు కాపు చేవెళ్లమండల సంఘం సభ్యులు ఉన్నారు.



పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ తారామతిపేట మాజీ సర్పంచ్ పాపయ్యగౌడ్ తల్లి దశదిన కర్మ కార్యక్రమం శుక్రవారం స్థానికంగా నిర్వహించగా, త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి హాజరై నివాళులర్పించి పాపయ్యగౌడ్‌ను పరామర్శించారు.

- పెద్దఅంబర్‌పేట, సెప్టెంబర్ 27

# పరిసరాల శుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత



ఇబ్రహీంపట్నం పెద్దచెరువు తూము వద్ద పరిసరాలు శుభ్రం చేస్తున్న పోలీస్ సిబ్బంది



కొత్తూరు : పారిశుధ్య కార్మికురాలికి ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 27 : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల స్వచ్ఛత తప్పనిసరి అని ఇబ్రహీంపట్నం పోలీసులు శుక్రవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం పెద్దచెరువు తూమువద్ద పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ, పలువురు ఎస్సైలు పాల్గొని పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**కార్మికుల సేవలు వెలకట్టలేనివి**

ఇబ్రహీంపట్నంరూరల్ : పంచాయతీ కార్మికుల సేవలు వెలకట్టలేనివని ఇబ్రహీంపట్నం ఎంపీడీవో వెంకటమ్మ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ముకునూరు గ్రామంలో శుక్రవారం దండుమైలారం ప్రాథమిక ఆరోగ్య వైద్యుల సహకారంతో గ్రామ పంచాయతీ సిబ్బందికి వైద్యపరీక్షలు, చికిత్సలు చేశారు. అదే విధంగా దండుమైలారం దక్కన్ గ్రామీణబ్యాంకు మేనేజర్ సిబ్బందికి గ్లౌజులు, సబ్బులు, శానిటైజర్లు, మాస్కులు అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

**కొత్తూరు :** మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య ఆధ్వర్యంలో ఫ్రంట్‌లైన్ వర్కర్స్‌కు వైద్య పరీక్షలు చేయించి మందులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, కౌన్సిలర్ శ్రీనివాసులు, మండల వైద్యాధికారి హరికిషన్, ఆశవర్కర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

**కడ్తాల్ :** మండల పరిధిలోని చల్లంపల్లి పంచాయతీలోని వంపుగూడెం గ్రామంలో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధులను నాయకులు, అధికారులను శుభ్రపరిచారు. కార్యక్రమంలో పంచాయతీ కారదర్శి సందీప్, నాయకులు అశోక్, ఆశ వర్కర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**స్వచ్ఛతపై అవగాహన**

చేవెళ్ల రూరల్ : శంకర్‌పల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఇంద్రారెడ్డి చౌరస్తా నుంచి బీడీఎల్ చౌరస్తా వరకు శుక్రవారం 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, చైర్‌పర్సన్ విజయలక్ష్మి మున్సిపల్ పరిధి 3వ వార్డులో మహిళా సంఘాల సభ్యులకు స్వచ్ఛతా హీ సేవా-2024 కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

**నందిగామ :** స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య కార్మికులకు నందిగామ పీహెచ్‌సీలో నందిగామ మండల వైద్యాధికారిణి స్రవంతి ఆధ్వర్యంలో బీపీ, షుగర్ పరీక్షలు చేసి మందులను అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ చంద్రకళ, సయ్యద్, ఫార్మాసిస్ట్ రాజశేఖర్, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రశేఖర్, ఏఎన్‌ఎంలు సునీత, రాజ్యలక్ష్మి, స్వరుపా, సువర్ణ, సిబ్బంది ఉన్నారు.

**పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు**

పెద్దఅంబర్‌పేట : పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణారెడ్డి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సఫాయిమిత్ర పేరుతో శుక్రవారం మున్సిపాలిటీ పరిధి కుంట్లూరులో వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. కార్మికులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేసినట్టు వైద్యాధికారులు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ప్రసన్నలక్ష్మి, రుద్రమదేవి, లక్ష్మీనారాయణ, గోపాల్‌రెడ్డి, హేంలాల్, కౌన్సిలర్లు అనుపమ సుప్రసేనారెడ్డి, గీత, హరిశంకర్ ముదిరాజ్, కోటేశ్వర్‌రావు, పరశురాంనాయక్, మున్సిపల్ ఈఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

**రావినారాయణరెడ్డి కాలనీలో..**

12వ వార్డు పరిధిలోని రావినారాయణరెడ్డి కాలనీలో కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ పెద్ద ఎత్తున మొక్కలు పంపిణీ చేశారు.



పెద్దఅంబర్‌పేటలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



చేవెళ్ల రూరల్ : 2కే రన్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, కమిషనర్ శ్రీనివాస్



ఇబ్రహీంపట్నంలోని ముకునూరుల కార్మికులకు మందులు అందజేస్తున్న ఎంపీడీవో వెంకటమ్మ



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా

# ఎరువులను సద్వినియోగం చేసుకోవాలి

ఆమనగల్లు, సెప్టెంబర్ 27: ఆమనగల్లు సింగల్‌విండో ద్వారా రైతన్నలకు కావాల్సిన ఎరువులు సిద్ధంగా ఉన్నాయని డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్ గుప్తా తెలిపారు. శుక్రవారం ఆమనగల్లు సింగల్ విండో కార్యాలయంలో చైర్మన్ ఆధ్వర్యంలో మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ మొదటి వారంలో ఆమనగల్లు ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, వరి క్వింటాలుకు రూ.2320 మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ప్రభుత్వం సన్నరకం వడ్లకు ప్రోత్సాహకంగా రూ.500 అందించనున్నట్లు ఆయన తెలిపారు. వ్యవసాయం ఉన్న రైతులకు ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షల వరకు రుణాలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా ఐటీ రిటర్న్ కట్టుకున్న వ్యవసాయం పొలం ఉన్న రైతుల పిల్లల కోసం విద్యార్థులపై చదువుల నిమిత్తం విదేశాలకు వెళ్లే వారికి రూ.40 లక్షలు విద్యా రుణాలు అందిస్తామని తెలిపారు. ఆమనగల్లు, కడ్తాల్ మండలాలకు చెందిన 388 మంది రైతులు రుణమాఫీకి ఎంపికయ్యారని, 215 మంది రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. అందుకుగాను రూ.100,93,350 కోట్ల రుణమాఫీ జరిగిందని గుర్తు చేశారు. మిగితా 173 మంది రైతులకు ప్రభుత్వం రుణమాఫీ త్వరలోనే ప్రకటిస్తుందన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ సత్యం, డైరెక్టర్లు వీరయ్య, వెంకటయ్య, సేవ్య, దోల్యానాయక్, చేగూరి వెంకటేశ్, శ్రీపాల్, చెన్నమ్మ, జంగమ్మ, డీసీసీబీ బ్యాంకు మేనేజర్ గోపాల్, సింగల్‌విండో సీఈవో దేవేందర్, సిబ్బంది అల్లాజీ, పద్మాకర్‌రెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో సత్తాచాటిన చేవెళ్ల విద్యార్థులు



చేవెళ్లటౌన్, సెప్టెంబర్ 27: ఇటీవల జరిగిన ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో చేవెళ్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు పోటీలో పాల్గొని ద్వితీయ బహుమతిని సాధించారు. 21 బృందాలు పోటీలో పాల్గొనగా, శంకర్‌పల్లి, చేవెళ్ల, షాబాద్ మూడు మండలాల విద్యార్థులకు పోటీ నిర్వహించారు. ఈ పోటీలను సోమవారం షాబాద్ పీఆర్‌ఆర్ స్టేడియంలో జోనల్ స్థాయి అండర్ 14, అండర్-17 స్థాయి పోటీలను నిర్వహించారు. వీటిలో గెలుపొందిన పాఠశాల విద్యార్థులు రక్షిత, కావేరి, ప్రణవి, చంద్రకళ, శ్రీవాణి, వైశాలి, శృతిని ప్రిన్సిపాల్ పి. మాలతి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫార్మాసిటీపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలి

ఇబ్రహీంపట్నంరూరల్, సెప్టెంబర్ 27 : ఫార్మాసిటీ రద్దుచేస్తామని, గతంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మాటమార్చటం ఎంతవరకు సమంజసమని బీఆర్‌ఎస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ ఏనుగు భరత్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మాసిటీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్నికలకు ముందు ఓట్లకోసం రైతులతో కలిసి పాదయాత్ర చేసిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క, ఎమ్మెల్సీలు కోదండరాం, తీన్మార్ మల్లన్న, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఇప్పుడు అధికారంలోకి రాగానే ఇచ్చిన మాటలు మర్చిపోయారని ఆయన ఆరోపించారు. ఫార్మాటీని ప్రభుత్వం కొనసాగిస్తుందా.. లేదా రద్దు చేస్తుందా అనే విషయాన్ని ప్రజలకు స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు ఫార్మాసిటీ రద్దు చేశామంటూనే.. ఇంకోవైపు హైకోర్టులో మాత్రం ఫార్మాసిటీ కొనసాగుతుందటూ న్యాయస్థానాలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా ఫార్మాసిటీని రద్దుచేస్తే ఆ భూములను తిరిగి రైతులకు ఇవ్వాలని బీఆర్‌ఎస్ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రుణాలు సకాలంలో చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సంఘం చైర్మన్ వెంకట్‌రెడ్డి

ఇబ్రహీంపట్నంరూరల్, సెప్టెంబర్ 27 : రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి పాటుపడాలని రాచకొండ మైలారం సహకార సంఘం చైర్మన్ బిట్ల వెంకట్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాచకొండ మైలారం సహకార సంఘం సర్వసభ్య సమావేశం శుక్రవారం సంఘం కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. సహకార సంఘం రైతులకు పంట రుణాల కింద రూ.4కోట్లు, దీర్ఘకాలిక రుణాలు రూ.1.50కోట్లను అందించినట్లు తెలిపారు. సమావేశంలో డైరెక్టర్లు, అయ్యప్ప, బాలరాజు, అంజయమ్మ, మైసయ్య, యాదిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సీఈవో ధన్‌రాజ్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నీటి సమస్య తలెత్తొద్దు



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

మంచాల, సెప్టెంబర్ 27: గ్రామాల్లో తాగు నీటి సమస్య తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత వాటర్‌మన్‌లపై ఉందని ఎంపీడీవో బాలశంకర్ అన్నారు. శుక్రవారం మంచాల మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మిషన్ భగీరథ ఆధ్వర్యంలో వాటర్‌మన్‌లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి పైప్‌లైన్లు లీకేజీలు కాకుండా ఎప్పుడికప్పుడు చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. ప్రతి రోజు తాగునీటిని సక్రమంగా సరఫరా చేయాలని చెప్పారు. వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి స్వచ్ఛమైన నీటిని అందివ్వాలని సూచించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఉమారాణి, మిషన్ భగీరథ ఏఈ పావని వివిధ గ్రామాల వాటర్‌మన్‌లు పాల్గొన్నారు.

## ముగిసిన 'ఆవిష్కార్' సాంకేతిక వేడుకలు

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 27 : మండలంలోని పిగ్లీపూర్ గ్రామంలోని అన్నమాచార్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో ఈసీఈ, సీఎస్‌ఈ సంయుక్తంగా రెండు రోజులుగా నిర్వహించిన 'ఆవిష్కార్' సాంకేతిక వేడుకలు శుక్రవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై డీఆర్డీవో శాస్త్రవేత శ్రీనిలాంగి త్రివేది, కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చొప్ప అభిషేక్‌రెడ్డి మాట్లాడుతూ కాలానికి అనుగుణంగా పెరుగుతున్న నూతన సాంకేతిక పద్ధతులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. నిత్య జీవితంలో విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేయాలని సూచించారు. దృఢమైన విశ్వాసంతో విద్యనభ్యసించి తమ కలలను సాకారం చేసుకోవాలి తెలిపారు. వేడుకల్లో వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుంచి 450 మంది విద్యార్థులు పాల్గొనడం సంతోషకరమన్నారు. అంతకు ముందు డ్రోన్, మొబైల్ బేస్‌స్టేషన్‌ను ఆవిష్కరించారు. వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నరేశ్ ఇండియన్, కన్వీనర్లు శ్రీనివాస్‌రావు, వి.రమేశ్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

ఆమనగల్లు, సెప్టెంబర్ 27: తలకొండపల్లి మండల పరిధిలోని వీరన్నపల్లి గ్రామానికి చెందిన గోవర్ధన్‌రెడ్డి కుమారుడు సుప్రీత్‌రెడ్డి ప్రమాదవశాత్తు గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశాడు. ఆయన వెంట మాజీ ఏఎంసీ డైరెక్టర్ సుభాశ్, నాయకులు సతీశ్, సుమన్‌నాయక్ ఉన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్టు

**రూ.23,410 నగదు, 8సెల్‌ఫోన్లు స్వాధీనం**

యాచారం, సెప్టెంబర్27: మండలంలోని చింతపట్ల గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న శిబిరంపై యాచారం పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. దీనికి సంబంధించి సీఐ శంకర్‌కుమార్ తెలిపిన కథనం ప్రకారం.. మండలంలోని చింతపట్ల గ్రామానికి చెందిన 10మంది పేకాట ఆడుతున్నారు. పక్కా సమాచారంతో యాచారం పోలీసులు పేకాట శిబిరంపై దాడులు చేసి వారిని పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.23,410నగదు, 8సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.